RNI NO. TELTEL2010/34557
www.deshatimes.in
దేశ టైమ్స్
DESHA TIMES
తెలుగు దిన పత్రిక
నిజం.. నిర్భయం.. నిరంతరం

దేశ టైమ్స్
DESHA TIMES
16 సంవత్సరాలుగా వెలువడుతున్న "దేశ టైమ్స్" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాలు, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..
సెల్ నెంబర్: 9849758280

నల్గొండ | ఆగస్టు 30 ఆదివారం 2026 | సంపుటి : 16 | సంచిక : 205 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : సయ్యద్ పాష
NALGONDA | SATURDAY AUGUST 30 2026 | VOL:16 | ISSUE: 205 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:SAYED PASHA

# ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ: గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

### తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి

### అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం

### ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం

తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు. దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను (జు=వాలు) తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



## ఖర్గేకు న్యాయం చేయాలి : రాహుల్ గాంధీ డిమాండ్



హైదరాబాద్: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు న్యాయం చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష? నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో చేపట్టిన 'శుద్ధి' కార్యక్రమం'పై ఎస్‌సి/ఎస్‌టి చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. న్యూఢిల్లీలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ చర్యను 'నేరం'గా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ అధ్యక్ష?్నడు ఖర్గేకు న్యాయం చేయాలని, ఈ చర్యపై కేసు నమోదు చేయాల్సిందిగా ప్రధాని మోడీ అధికారులను ఆదేశించాలని పేర్కొన్నారు. ఖర్గేకు న్యాయం జరిగేలా చూడటం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాధ్యత అని అన్నారు. రాజ్యాంగంప్రకారం అంటరానితనం నిషేధమని, అది నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. అయినా బిజెపి/ఆర్ఎస్ఎస్‌లు ఆ చర్యను పాటిస్తున్నాయని మండిపడ్డారు. 'ఆ ప్రదేశం నినాదాలతో కలుషితమైంది' అని ఉత్తరాఖండ్ బిజెపి అధ్యక్ష?్నడు మహేంద్ర భట్ ఈ చర్యను సమర్థిస్తూ వ్యాఖ్యానించిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. రాజ్యసభ ప్రతిపక్ష?నేత పట్ల ఇటువంటి చర్యలకు పాల్పడితే.. ఇక పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారి పట్ల ఎలా వ్యవహరిస్తారో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ఘటన బిజెపి-ఆర్ ఎస్ఎస్ మనస్తత్వాన్ని బయటపెడుతోందని, దళితులు గౌరవంగా,విజయంతో జీవించడం వారికి ఇష్టంలేదని దుయ్యబట్టారు. ఈ నెల8వ తేదీన హల్ద్వానిలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన విజయ శంఖనాద్ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్ష?్నడు ఖర్గే ప్రసంగించారు. రెండు రోజుల తర్వాత, ఆ ప్రదేశం అపవిత్రమైందంటూ శ్రీరామ్ సేన సభ్యులు శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే.

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

### ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ షెడ్యూల్ విడుదల

### సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు

### మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరు

### రోజుకు మూడు షిఫ్టుల్లో పరీక్షల నిర్వహణ

తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక

(మిగతా 2వ పేజీలో..)



## మమతపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయండి.. సీఎం సువేందు అధికారి సంచలన ఆదేశాలు

### టీఎంసీ విద్యార్థి విభాగం ర్యాలీలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని ఆరోపణ

### రహదారిపై ఒక లేన్‌ను మాత్రమే వాడాలన్న నిబంధన ఉల్లంఘనపై విమర్శలు

### ఈ వ్యవహారాన్ని తేలిగ్గా తీసుకోబోమని సువేందు అధికారి హెచ్చరిక



సువేందు ఆరోపణలకు ప్రతిపక్ష నేత రితబ్రత బెనర్జీ మద్దతు

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారి నేడు ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు ఈ చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించడం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.తృణమూల్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం (టీఎంసీపీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిన్న కోల్‌కతా నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి కలకత్తా హైకోర్టు కొన్ని షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. అందులో ముఖ్యంగా రహదారిపై ఒక లేన్‌ను పూర్తిగా

(మిగతా 2వ పేజీలో..)

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

### మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

### సెప్టెంబర్ 2 వరకు వర్షాల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వెల్లడి

### లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

బంగాళాఖాతంలో మరో

(మిగతా 2వ పేజీలో..)



## ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం.. రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు: సీఎం చంద్రబాబు

### అల్లూరి జిల్లాలో ఆరోగ్య రథాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

### రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' కార్యక్రమం అమలుకు నిర్ణయం

### మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం సెల్ టవర్ల ఏర్పాటు

### ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అరకులోయ మండలం గన్నెలలో ఆయన పర్యటించి, పలు 'ఆరోగ్య రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..

(మిగతా 2వ పేజీలో..)



## తలక్రిందులుగా తపస్సు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి పొంగులేటి

**సూర్యాపేట, ఆగస్టు 29:**

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

(మిగతా 2వ పేజీలో..)



## సంపాదకీయం

# మార్పును ఆపలేం.. మారడానికి సిద్ధం కావాలి!

ఒకప్పుడు యంత్రం వచ్చిందంటే మనిషి పని పోతుందనే భయం ఉండేది. పారిశ్రామిక విప్లవం సమయంలోనూ ఇదే ఆందోళన కనిపించింది. కంప్యూటర్లు కార్యాలయాల్లోకి వచ్చినప్పుడు కూడా ఉద్యోగాలపై ఇలాంటి చర్చే జరిగింది. కానీ సాంకేతికత పూర్తిగా ఉద్యోగాలను తుడిచిపెట్టలేదు. పని స్వభావాన్ని మార్చింది. ఇప్పుడు ప్రపంచం మరో పెద్ద సాంకేతిక మలుపు వద్ద నిలిచింది. అదే కృత్రిమ మేధ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ). కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఏఐ అనేది సాంకేతిక రంగానికి చెందిన ఒక క్లిష్టమైన పదంగా మాత్రమే ఉండేది. ఇప్పుడు అది సామాన్యుడి జీవితంలోకి కూడా ప్రవేశించింది. విద్యార్థులు సందేహాలకు సమాధానాలు తెలుసుకోవడానికి, ఉద్యోగులు నివేదికలు తయారు చేయడానికి, వ్యాపారులు మార్కెటింగ్ చేయడానికి, సాఫ్ట్‌వేర్ సంస్థలు కోడ్ రాయడానికి, మీడియా సంస్థలు కంటెంట్ రూపొందించడానికి ఏఐ ఆధారిత సాధనాలను ఉపయోగిస్తున్నాయి. అంటే ఏఐ ఇక భవిష్యత్తు సాంకేతికత కాదు.. వర్తమానంలో భాగమైపోయింది.

ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది. ఏఐ మనిషి ఉద్యోగాలను తీసుకుంటుందా?

సూటిగా చెప్పాలంటే.. కొన్ని ఉద్యోగాలు తప్పకుండా మారతాయి. కొన్ని పనులు పూర్తిగా ఆటోమేటెడ్ కావచ్చు. ఒకే విధమైన, పునరావృతమయ్యే పనులను యంత్రాలు మనుషుల కంటే వేగంగా, తక్కువ ఖర్చుతో చేయగలిగితే సంస్థలు వాటిని ఎందుకు కొనసాగించాలి అనే ప్రశ్న సహజంగానే వస్తుంది. డేటా ఎంట్రీ, సాధారణ కస్టమర్ సపోర్ట్, ప్రాథమిక కంటెంట్ తయారీ, కొన్ని పరిపాలనా పనులు వంటి రంగాల్లో ఇప్పటికే మార్పు కనిపిస్తోంది. అయితే దీనిని 'ఏఐ వస్తుంది.. అందరి ఉద్యోగాలు పోతాయి' అనే ఒకే వాక్యంతో అర్థం చేసుకోవడం కూడా తప్పే. సాంకేతికత సాధారణంగా ఒక పనిని మాత్రమే తొలగించదు. ఆ పనిని చేసే విధానాన్ని మార్చుతుంది. కొత్త పనులను కూడా సృష్టిస్తుంది. కంప్యూటర్ వచ్చినప్పుడు టైప్‌రైటిస్టుల అవసరం తగ్గింది. అదే సమయంలో సాఫ్ట్‌వేర్, ఐటీ, డిజిటల్ డిజైన్, సైబర్ సెక్యూరిటీ వంటి ఎన్నో కొత్త రంగాలు పుట్టుకొచ్చాయి. ఏఐ విషయంలోనూ ఇదే తరహా పరిణామం సంభవించే అవకాశం ఉంది.

కానీ ఈసారి మార్పు వేగం మాత్రం గతంతో పోలిస్తే ఎక్కువగా ఉండొచ్చు. ఇదే ప్రధాన ఆందోళన. ఒక కొత్త సాంకేతికత అభివృద్ధి చెందడానికి సంవత్సరాలు పట్టిన కాలం నుంచి, కొన్ని నెలల్లోనే ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఉపయోగించే స్థాయికి చేరిన కాలంలోకి వచ్చాం. అందువల్ల విద్యా వ్యవస్థ, ఉద్యోగ మార్కెట్, ప్రభుత్వ విధానాలు ఈ మార్పుకు అనుగుణంగా మారకపోతే సాంకేతిక పురోగతి కొందరికి అవకాశంగా, మరికొందరికి సంక్షోభంగా మారవచ్చు. ముఖ్యంగా యువత దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. కేవలం ఒక డిగ్రీ సంపాదిస్తే జీవితాంతం అదే నైపుణ్యంతో ఉద్యోగం కొనసాగుతుందనే పాత ఆలోచన ఇక పనిచేయకపోవచ్చు. నేర్చుకోవడం ఒక దశలో ముగిసే ప్రక్రియ కాదు. కొత్త సాధనాలను నేర్చుకోవడం, వాటిని సరైన రీతిలో ఉపయోగించడం, సమస్యలను విశ్లేషించడం, సమాచారాన్ని ధృవీకరించడం వంటి నైపుణ్యాలు మరింత ముఖ్యమవుతాయి. అయితే ఏఐకి కూడా పరిమితులు ఉన్నాయి. అది ఇచ్చే ప్రతి సమాధానం నిజమేనని భావించడం ప్రమాదకరం. తప్పు సమాచారాన్ని కూడా నమ్మకంగా చెప్పగలదు. సందర్భాన్ని తప్పుగా అర్థం చేసుకోవచ్చు. నైతిక నిర్ణయాలు, మానవ భావోద్వేగాలు, స్థానిక పరిస్థితులపై లోతైన అవగాహన అవసరమైన సందర్భాల్లో మానవ నిర్ణయానికి ప్రత్యామ్నాయం కావడం అంత సులభం కాదు. అందుకే అసలు పోటీ 'మనిషి వర్సెస్ ఏఐ'గా ఉండకూడదు. లిలిఏఐని ఉపయోగించగల మనిషి వర్సెస్ ఏఐని ఉపయోగించలేని మనిషిలిలి మధ్య పోటీగా మారే అవకాశం ఎక్కువ. ఒక ఉద్యోగి తన పనిని ఏఐ సహాయంతో వేగంగా, మెరుగ్గా చేయగలిగితే అతని ఉత్పాదకత పెరుగుతుంది. అదే సమయంలో ఏఐని పూర్తిగా విస్మరించిన వ్యక్తి వెనుకబడే ప్రమాదం ఉంది. కాబట్టి ఏఐని భయపడటం కంటే దాన్ని అర్థం చేసుకోవడం అవసరం. అయితే అంధంగా స్వీకరించడం కూడా పరిష్కారం కాదు. ఏఐ ఇచ్చిన సమాచారాన్ని పరిశీలించడం, గోప్యతను కాపాడటం, తప్పులను గుర్తించడం, మానవ నిర్ణయాన్ని చివరి దశలో ఉపయోగించడం తప్పనిసరి. ప్రభుత్వాల బాధ్యత కూడా ఇక్కడ కీలకం. భవిష్యత్ ఉద్యోగాల కోసం విద్యా విధానాన్ని మార్చాలి. పాఠ్యపుస్తకాల్లో సమాచారాన్ని కంఠస్థం చేయడం కంటే సమస్య పరిష్కారం, సృజనాత్మక ఆలోచన, డిజిటల్ నైపుణ్యాలకు ప్రాధాన్యం పెరగాలి. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్నవారికి కూడా కొత్త నైపుణ్యాలు నేర్చుకునే అవకాశాలు కల్పించాలి. లేకపోతే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినా, దాన్ని ఉపయోగించగల మానవ వనరులు కొద్దిమందికే పరిమితమవుతాయి. సంస్థల బాధ్యత కూడా అంతే. ఏఐ వల్ల ఖర్చులు తగ్గుతున్నాయని చెప్పి ఉద్యోగులను తొలగించడం మాత్రమే పరిష్కారం కాదు. ఉద్యోగులకు పునఃశిక్షణ ఇవ్వడం, కొత్త బాధ్యతలకు సిద్ధం చేయడం కూడా యాజమాన్యాల బాధ్యతగా చూడాలి. సాంకేతికత ద్వారా వచ్చే లాభాల్లో ఒక భాగం మానవ నైపుణ్యాల అభివృద్ధికి వెచ్చించాల్సిన అవసరం ఉంది. మరో ముఖ్యమైన అంశం.. ఏఐ వల్ల పెరగబోయే అసమానత. అత్యాధునిక సాంకేతికత, వేగవంతమైన ఇంటర్నెట్, నాణ్యమైన విద్య, డిజిటల్ పరికరాలు అందుబాటులో ఉన్నవారు ముందుకు దూసుకెళ్లే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఈ మార్పుకు దూరమైతే డిజిటల్ విభజన మరింత పెరిగే ప్రమాదం ఉంది. కాబట్టి ఏఐ ప్రయోజనాలు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా అందరికీ అందేలా విధానాలు రూపొందించాలి. అన్నింటికంటే ముఖ్యంగా మనం గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే. లిలిసాంకేతికత మనిషి కోసం ఉండాలి.. మనిషి సాంకేతికత కోసం కాదు.లిలిఏ ఏఐ మనిషి స్థానాన్ని పూర్తిగా ఆక్రమిస్తుందా లేదా అన్న ప్రశ్నకు ఇప్పుడే తుది సమాధానం చెప్పడం సాధ్యం కాదు. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. ఏఐ వల్ల ప్రపంచం మారబోతోంది. ఆ మార్పును నిరోధించడం సాధ్యం కాదు. దాన్ని ఎలా ఉపయోగించాలి, ఎవరికి అందుబాటులోకి తీసుకురావాలి, దాని ప్రమాదాలను ఎలా నియంత్రించాలి అన్నదే మన ముందున్న అసలు సవాలు. భయంతో తలుపులు మూసుకుంటే అవకాశాలను కోల్పోతాం. విచక్షణ లేకుండా తలుపులు తెరిస్తే ప్రమాదాలను ఆహ్వానిస్తాం. లిలిఅవగాహనతో, నియంత్రణతో, మానవ విలువలను కేంద్రంగా ఉంచుకుని ఏఐని స్వీకరించడమే సరైన మార్గం.లిలి

రేపటి ప్రపంచంలో ఏఐ ఉండటం కొత్త విషయం కాదు.

ఏఐతో కలిసి మనిషి ఎలా ముందుకు సాగుతాడన్నదే అసలు కథ.

# మమతపై ఎఫ్ఐఆర్ నమోదు చేయండి.. సీఎం సువేందు అధికారి సంచలన ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్‌కు వదిలిపెట్టి, మరో లేన్‌లో మాత్రమే ర్యాలీ నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అయితే, ఈ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించి ర్యాలీ నిర్వాహకులు రెండు లేన్లను దిగ్బంధించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఉల్లంఘనలపై ముఖ్యమంత్రి సువేందు అధికారి తీవ్రంగా స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ.. "కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన తీరు స్పష్టంగా కనిపించింది. రహదారిలో ఒక లేన్‌ను ఖాళీగా ఉంచాలని కోర్టు చెప్పినా, మాజీ ముఖ్యమంత్రి ప్రజలను సమీకరించి రెండు లేన్లనూ మూసివేశారు. ఈ విషయంలో తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించాను. దీనిపై కలకత్తా హైకోర్టును కూడా ఆశ్రయించాలని సూచించాను. ఈ వ్యవహారాన్ని తేలిగ్గా వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని సువేందు అధికారి స్పష్టం చేశారు. సువేందు అధికారి ఆరోపణలకు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న రితబ్రత బెనర్జీ కూడా మద్దతు పలికారు. ర్యాలీలో పాల్గొనేవారి సంఖ్యపై కూడా కోర్టు పరిమితులు విధించిందని, వాటిని కూడా పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. బారికేడ్లను తొలగించి రోడ్డంతా ఆక్రమించాలని మమతా బెనర్జీ తన అనుచరులను రెచ్చగొట్టడం కనిపించిందని ఆయన ఆరోపించారు. కాగా, నిన్న జరిగిన ర్యాలీలో మమతా బెనర్జీ.. అధికార బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ అరాచకాలే రాబోయే రోజుల్లో తృణమూల్ కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకువస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అయితే, సువేందు అధికారి తాజా ఆదేశాలపై మమతా బెనర్జీ వర్గం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.



# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి)

అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

# ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం.. రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి)

కొండ ప్రాంతాల్లోని ప్రజలు వైద్యం కోసం కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సిన దుస్థితి ఉండకూడదన్నదే తన సంకల్పమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'సంజీవని' కార్యక్రమాన్ని రూపొందించామని, దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సేవలతో పాటు కనెక్టివిటీకి కూడా తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యను పరిష్కరించేందుకు సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గతంలోనే అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంత గిరిజనులకు ఆయుర్వేద వైద్యం అందించారని గుర్తుచేశారు. ఆ మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకే భోగాపురంలో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. గిరిజన బిడ్డలు థింసా నృత్యంతో గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# టిబెట్‌లోనూ జలవిలయం.. నిజాలు దాస్తున్న డ్రాగన్

- టిబెట్-నేపాల్ సరిహద్దులో భారీ వరదలతో తీవ్ర నష్టం
- విలయానికి సంబంధించిన వీడియోలు చైనాలో తొలగింపు
- అంతర్జాతీయంగా వైరల్ అవుతున్న భయానక దృశ్యాలు
- వరద నష్టం కాకుండా సహాయక చర్యలకే చైనా మీడియా ప్రాధాన్యం
- వందలాది మంది గల్లంతైనా వివరాలు వెల్లడించని అధికారులు

టిబెట్-నేపాల్ సరిహద్దులోని గైరాంగ్ పోర్టు ప్రాంతంలో సంభవించిన జల ప్రళయానికి సంబంధించిన భయానక దృశ్యాలు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అవుతుండగా, చైనా ప్రభుత్వం మాత్రం వాటిని తన దేశంలో మీడియాలో కనపడకుండా కఠిన చర్యలు చేపట్టింది. వరద విలయం తీవ్రతను, వాస్తవ నష్టాన్ని కప్పిపుచ్చుతూ సమాచారంపై ఉక్కుపాదం మోపుతోంది. ఆగస్టు 26న సంభవించిన ఈ ప్రకృతి విపత్తులో, గైరాంగ్ సరిహద్దు క్రాసింగ్ వద్ద వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తూ వాహనాలను, ఇతర వస్తువులను కొట్టుకుపోతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ప్రాణభయంతో జనం పరుగులు తీస్తున్న ఈ వీడియోలు అంతర్జాతీయ సోషల్ మీడియా వేదికలపై వేగంగా వ్యాపించాయి. అయితే, చైనాలోని సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి ఇలాంటి వీడియోలను అధికారులు తక్షణమే తొలగించారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆదేశించిన సహాయక చర్యలకు మాత్రమే ప్రభుత్వ మీడియా ప్రాధాన్యతనిస్తోంది తప్ప, ప్రాణ, ఆస్తి నష్టం వివరాలను కానీ, బాధితుల వెతలను కానీ బయటి ప్రపంచానికి తెలియనివ్వడం లేదు. టిబెట్‌లోని గైరాంగ్ కౌంటీలో కొద్దిమంది మరణించారని, విదేశీయులతో సహా వందలాది మంది గల్లంతయ్యారని చైనా అధికారులు ప్రకటించారు. అయితే, ప్రభావితమైన గ్రామాల వివరాలపై కానీ, నష్టం పూర్తి స్థాయిపై కానీ ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదు. మరోవైపు, నేపాల్ సరిహద్దు వైపు నుంచి వరద నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు, చిత్రాలు వెలువడుతుండగా, టిబెట్ వైపు మాత్రం సమాచారాన్ని పూర్తిగా నియంత్రించడంపై మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హిమానీనదం (గ్లేసియర్) విచ్ఛిన్నం వల్లే ఈ ఆకస్మిక వరదలు సంభవించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సరిహద్దుకు ఇరువైపులా గాలింపు, సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.



## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

మొదటి పేజీ తరువాయి)



టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఒష్ట్రశీశీశ్రీవసబ్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీజ.ఱఅ సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.

## తలక్రిందులుగా తపస్సు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి)

ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



RNI NO. TELTEL2010/34557
తెలుగు దినపత్రిక
దేశ టైమ్స్
సత్యం కోసం .... సమాజం కోసం



# కేరళ గ్లోబల్ హైస్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





**రుద్రంగి ఆగస్టు29(దేశ టైమ్స్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బాబు నంబియార్, ప్రిన్సిపాల్ లతిక మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని విద్యార్థులకు తెలిపారు. ఆధునిక తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే వ్యవహారిక భాషను సాహిత్యం, విద్యలోకి తీసుకురావడంలో ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. తెలుగు భాష గొప్పతనం, ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఎంత ఎత్తుకు ఎదిగినా తమ మాతృభాష తెలుగును మరచిపోవద్దని తెలిపారు. అనంతరం తెలుగు పాటలకు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ నరిగే విజయ్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు






**వలిగొండ, ఆగస్టు 29 (దేశ టైమ్స్):**

మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో ముదిరాజుల కుల దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శనివారం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో బోనాల పండుగను మహిళలు సాంప్రదాయ బద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల నడుమ బోనాల ఊరేగింపు అత్యంత కోలాహలంగా సాగింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి చల్లని చూపులు తమపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీళ్ల శ్రీనివాస్, సర్పంచ్ బొడిగె లింగస్వామి, ఉపసర్పంచ్ బుంగమట్ల జయ పాండు, నీళ్ల మల్లేశం, నీళ్ల యాదయ్య, పెద్ద గోని నరసింహ,నీళ్ల పాండు, నీళ్ల శ్రీనివాస్, పెద్దగోని శ్రీనివాస్, నీళ్ల లింగస్వామి, నీళ్ల శేఖర్ ముదిరాజు సంఘం పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించుకోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



## ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ ఆగస్టు29:(దేశ టైమ్స్)**

మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన రవ్వ సత్యం, ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించిన కుటుంబాన్ని పరామర్శించి వారికి తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో 10,000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, తుమ్మల సంతోష్ కుమార్, తుమ్మల నరసయ్య సేవా సమితి కార్యదర్శి వెర్మినేటి సంతోష్, సేవా సమితి ఉపాధ్యక్షులు సుంకి ఆనంద్ , మాజీ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు కాలేరు చందర్, జినకల మల్లయ్య, లోతుకుంట రాములు, జినుకల స్వామి, వెంకటేశం, వెలిమినేటి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**వలిగొండ, ఆగస్టు 29 (దేశ టైమ్స్):**

మండలంలోని ఆరూరు గ్రామానికి చెందిన బొడ్డు నరేష్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. నరేష్ తో 2001-2002 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి నరేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి భవిష్యత్తు కోసం 50 వేల రూపాయలు ఫిక్సిడ్ డిపాజిట్ చేసి డిపాజిట్ బాండును శనివారం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రవ్వ సత్యం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి తుమ్మల నర్సయ్య సేవా సమితి సౌజన్యంతో 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకన్న, గుండు శ్రావణ్, చేగూరి సురేందర్, రాచకొండ పాండు, గూడూరు రమణారెడ్డి, జంగులు గౌడ్, బెలిదె సంతోష్, తుమ్మల శ్రీనివాస్, సంతోష్ కుమార్, వెలిమినేటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**రుద్రంగి ఆగస్టు29(దేశ టైమ్స్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయాన్ని పూలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సామ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసంలో పౌర్ణమి తర్వాత వచ్చే శనివారం బుధవారం దర్శించుకుని బియ్యం సమర్పించడం రుద్రంగిలో ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి ఈర్ణం నవీన్, నాయకులు సిరికొండ రవీందర్, కమిటీ సభ్యులు గంగోత్రి, విజయ అచ్యుత్, మల్లేశం, పిసరి శ్రీనివాస్, లింగంపెల్లి నర్సయ్య, ఆకుల పెద్దన్న, రామకృష్ణ తదితరులు



